# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 06.01.2025 | 24 క్యారెట్లు 85,447.00 | కిలో వెండి 1,05,782.00 | 30°C | సంపుటి:3 | సంచిక:76

www.vishalabharati.com




ఛత్తీస్‌గఢ్‌లో

# భారీ ఎన్‌కౌంటర్

- నలుగురు మావోయిస్టులు మృతి
- ఎదురు కాల్పుల్లో ఓ కానిస్టేబుల్ కూడా

విశాలభారతి, నేషనల్ బ్యూరో: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోంది. బస్తర్ రీజియన్‌లో భద్రతబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు నక్సలైట్లు మృతిచెందారు. జిల్లా రిజర్వ్ గార్డు దళానికి చెందిన ఒక హెడ్‌కానిస్టేబుల్ కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు పోలీసులు తెలిపారు. నారాయణపుర్, దంతేవాడ జిల్లా సరిహద్దుల్లోని దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం భద్రతా దళాల జాయింట్ టీమ్ కూంబింగ్ చేపట్టింది. ఈ సమయంలోనే మావోయిస్టులు, పోలీసులపైకి కాల్పులకు పాల్పడ్డారు. దీనితో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి, నలుగురు మావోయిస్టులను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఘటన స్థలంలోని ఏకే-47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), సహా పలు ఆటోమేటిక్ ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.





# విజన్ 2050

- తెలంగాణ రైజింగ్ నినాదంతో అభివృద్ధి ప్రణాళికలు
- ప్రపంచంలోనే అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీ
- రాష్ట్ర ఆదాయంలో 65 శాతం హైదరాబాద్ నుంచే
- నాటి సీఎం తీసుకున్న నిర్ణయాలే అభివృద్ధికి కారణం
- దేశ రాజకీయాల్లో తెలుగువారి ప్రాభవం తగ్గుతోంది
- నీలం సంజీవరెడ్డి, పీవీ, ఎన్టీఆర్, జైపాల్ రెడ్డి పాత్ర కీలకం
- అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాల్లో ప్రపంచంతో పోటీపడాలి
- ప్రపంచంలో ఏ దేశానికెళ్లినా తెలుగువారుండటం గర్వకారణం
- పర భాష నేర్చుకున్నా మాతృభాషను మరవొద్దు
- తెలుగులో జీవోలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం
- ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టండి
- ప్రపంచ తెలుగు సమాఖ్య సభల్లో సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో తాము ముందుకు వెళుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు సైతం సిద్ధం చేస్తుందన్నారు. న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీపడేలా 30 వేల ఎకరాల్లో నాలుగో నగరాన్ని (ఫ్యూచర్ సిటీని) సాంకేతికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజలు విడివిడిగా పోటీపడటం కన్నా.. కలిసి అభివృద్ధి వైపు పయనిస్తే రెండు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని

..మిగతా 2 లో

## 28 నుంచి రైతు భరోసా నిధులు

# ఎలాంటి కండీషన్లు లేవు

- ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా పథకాలు ఆగవు
- కేటీఆర్, హరీశ్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు
- గురుకుల విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



విశాలభారతి, స్టేట్ బ్యూరో: గత పదేళ్లలో రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ధనిక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ... నేడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి బీఆర్ఎస్ నాయకుల అసమర్థ పరిపాలన వల్లనే అని విమర్శించారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో రైతులకు న్యాయం చేయలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ పై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో

..మిగతా 2 లో



# అవినీతిని ఊడ్చేస్తాం

- మేం అధికారంలోకి వస్తే ఢిల్లీలో సంక్షేమ పథకాలు ఆగవు
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- ప్రధాని నరేంద్ర మోడీ

2 లో

# రైతు భరోసా.. బోగస్

## స్థానిక ఎన్నికల తర్వాత ఇదీ ఇవ్వరు

- రాష్ట్రంలో 14 శాతం కమీషన్ ప్రభుత్వం
- ఇద్దరు, ముగ్గురు మంత్రులకైతే అదే పని
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల పేరిట మరో సారి మోసగించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆరే గురువు అని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే కాంగ్రెస్ సర్కారులో కొనసాగుతున్నరని, గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో... ఇప్పుడు కాంగ్రెస్

..మిగతా 2 లో



## 6 వరుసలుగా

# హైదరాబాద్-విజయవాడ రోడ్

- మే నెలలో పనులు ప్రారంభం
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- డ్రైవర్లకు కంటి పరీక్షల శిబిరం ప్రారంభం

2 లో



# విద్యార్థులకు ఇక పండగే

- భారీగా సంక్రాంతి సెలవులు
- జనవరి 11 నుంచి 17 వరకు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 11 నుంచి జనవరి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పాఠశాలలు తిరిగి

..మిగతా 2 లో

# మంచి చేస్తే ఓర్వలేకపోతున్నారు..

- రూ.22 వేల కోట్లతో రుణమాఫీ చేశాం
- ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా
- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం
- ప్రతిపక్షాలపై పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఫైర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: రైతులకు మంచి చేస్తే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రూ. 22 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో గుర్తు చేశారు. రైతు భరోసా

..మిగతా 2 లో

# కేసీఆర్ రైతుబంధు.. రేవంత్ రాబంధు

- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం దగా
- రైతుభరోసా రూ.15 వేలని చెప్పి.. రూ.12 వేలకు కుదించారు
- మాట తప్పిన రేవంత్, రాహుల్‌లు క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ

..మిగతా 2 లో





## ఫార్ములా-ఈ కేసులో.. నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్!

- హాజరవుతారా..? డుమ్మా కొడతారా..?
- రేపు విచారణకు రావాల్సిందిగా ఈడీ సమన్లు

2 లో

# విజన్ 2050

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. దేశంలో హిందీ తర్వాత అత్యధిక ప్రజలు తెలుగు మాట్లాడుతున్నా... కోట్ల మంది వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నప్పటికీ జాతీయ రాజకీయాలపై ఆ స్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నారని, దీనిపై కారణాలను విశ్లేషించుకోవాలని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక సమావేశాల ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

**మాతృభాషను మరవొద్దు..**

ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు హైదరాబాద్ వేదికగా జరగడం హర్షణీయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాలకు వెళ్లిన తెలుగు వారంతా ఇలా ఒక వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందన్నారు. విదేశాలకు వెళ్లిన వారికి.. తెలుగుతో అనుబంధం తగ్గిపోతోందన్నారు. భారతదేశానికి ఐటీని తీసుకువచ్చి రాజీవ్‌గాంధీ మంచి బాటలు వేశారని గుర్తు చేశారు. రాజీవ్‌గాంధీ వేసిన బాటను సీఎం చంద్రబాబు నాయుడితో పాటు మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కొనసాగించారని చెప్పారు. ఐటీ, ఫార్మా రంగంలో.. మన ప్రాధాన్యత ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. పాలిటిక్స్, సినిమా రంగంలో రాణించాలంటే తెలుగు భాష ఎంతో ఉపయోగమని చెప్పారు. నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా.. కానీ తెలుగు భాషను మాత్రం తక్కువ చేయొద్దని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలుగు సినీ రంగం హాలీవుడ్ స్థాయిలో ప్రభావం చూపడం శుభపరిణామని ఆయన వ్యాఖ్యానించారు.

**తెలుగులోనే జీవోలు ఇస్తాం...**

మూడు దశాబ్దాల క్రితం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైందని గుర్తు చేశారు. దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని చెప్పారు. దేశ రాజకీయాల్లో ఎంతో మంది తెలుగు వారు క్రియాశీలకంగా వ్యవహరించారంటూ నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు తదితరుల పేర్లను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కానీ ప్రస్తుత దేశ రాజకీయాల్లో తెలుగు వారి ప్రాభవం తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మాత్రం మరిచి పోవద్దన్నారు. పర భాషా జ్ఞానం సంపాదించాలని.. కానీ మన భాషను గౌరవించుకోవాలన్నారు. తెలుగును గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో తమ ప్రభుత్వం జీవోలను ఈ భాషలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని వివరించారు. రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే జారీ చేశామని.. భవిష్యత్తులో మరిన్ని ఉత్తర్వులు తెలుగులో ఇచ్చేలా ప్రయత్నిస్తున్నామన్నారు. న్యాయస్థానాలు తెలుగులో తీర్పులు ఇచ్చే పరిస్థితులు వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని... మహాసభల్లో వచ్చిన సూచనలపై విద్యాకమిషన్‌కు ఆదేశాలు జారీ చేసి.. ఆచరణయోగ్యమైన అంశాల అమలును ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

**ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టండి..**

తాను విదేశాల్లో పర్యటన సందర్భంగా... దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సమయంలో ఎంతో మంది తెలుగు వారు తనను కలిశారని చెప్పారు. ఆయా దేశాల్లో స్థిరపడిన తెలుగు వారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని పిలుపు ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను కులీకుతుబ్‌షా.. సికింద్రాబాద్‌ను నిజాం, బ్రిటిషర్లు... సైబరాబాద్‌ను చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి నిర్మించారని.. నాలుగో నగరం ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని.. దేశంలోని మెట్రో నగరాలతోనే కాదు.. ప్రపంచ దేశాలతో పోటీపడుతామన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఐఐటీ, ట్రిపుల్‌ఐటీ, ఐఎస్‌బీ విద్యాసంస్థలతో పాటు ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఉన్నాయని.. రాష్ట్రంలో మెరుగైన పారిశ్రామికీకరణ జరుగుతోందన్నారు. వీటిని ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని.. కృష్ణా, గోదావరి నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నామని.. వరంగల్, రామగుండం, ఆదిలాబాద్, భద్రాచలంలలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మిస్తున్నామన్నారు. బందర్ పోర్టు వరకు ప్రత్యేక జాతీయ రహదారితో పాటు తెలంగాణలో డ్రైపోర్టు నిర్మిస్తామని.. అవుటర్ రింగు రోడ్డు స్ఫూర్తితో 369 కి.మీ. పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణలో 60 శాతం పట్టణీకరణ చేపడుతూ.. పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నామ్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రణాళికల్లో ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులంతా భాగస్వాములు కావాలని.. పరిశ్రమలు పెట్టేవారికి సింగిల్ విండోలో అనుమతులు జారీ చేస్తామన్నారు. ఏ దేశంలో చూసినా ఒక మలయాళీ ఉంటారని నానుడి ఉందని... వారితో పోటీపడేలా ప్రపంచంలో ఏ దేశంలో చూసినా ఇప్పుడు మనవాళ్లు కనిపిస్తున్నారన్నారు. సీఎంగా అమెరికాను సందర్శించినప్పుడు అక్కడి సిలికాన్ వ్యాలీతో పాటు వివిధ ప్రాంతాల్లో తెలుగువారిని చూసినపుడు గర్వంగా అనిపించిందని.. వారంతా అక్కడ అద్భుతంగా రాణిస్తున్నారన్నారు.

**ఇరు రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడాలి..**

తెలంగాణ, ఏపీల మధ్య పోటీ గురించి చాలామంది మాట్లాడుతుంటారని.. కానీ, రెండు రాష్ట్రాలు కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని సీఎం రేవంత్ అన్నారు. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని.. ఒకరితో మరొకరు పోటీపడే కన్నా కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచానికి రెండు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలుంటే కూర్చుని మాట్లాడి పరిష్కరించుకుందామన్నారు. దేశాల మధ్య యుద్ధాలు చర్చలతో పరిష్కారం అవుతున్నప్పుడు రాష్ట్రాల మధ్య సమస్యలు ఎందుకు కావు? ఈ దిశగా ఆలోచనలు చేయాల్సిన అవసరముందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# మంచి చేస్తే ఓర్వలేకపోతున్నారు..

మొదటిపేజీ తరువాయి

కింద రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి రూ.12 వేలు రూపాయలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఎకరాకు రూ. 10 వేల రూపాయల నుంచి రూ. 12 వేల రూపాయల భరోసా ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి ఆర్థిక నిర్బంధం, తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ , అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి, ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు.అనాలోచిత నిర్ణయాలు, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, అడ్డగోలు వ్యవహారాలు, కమిషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడంతో రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలిపోయిందన్నారు. రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల రూపాయల అప్పులతో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడ వెనకడకుండా మేలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కు క్వింటాలు కు రూ.500 రూపాయల బోనస్ కూడా అందజేస్తున్నామన్నారు. గత ఏడాది రైతు భరోసా ఇవ్వగా, ఈ ఏడాది జనవరి 26 నుంచి రూ.12 వేల రూపాయలు ఎకరాకు భరోసా పెంచి ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు, కౌలు రైతులకు రూ. 12 వేల రూపాయలు ఇవ్వబోతున్నామన్నారు. ఇలాంటి గొప్ప పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లు కాంగ్రెస్ పై విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.


విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సోమవారం, 06.01.2025

హైదరాబాద్

epaper:vishalabharati.com

www.vishalabharati.com




## రైతు భరోసా.. బోగస్

మొదటిపేజీ తరువాయి: కూడా అదే చేస్తోందని దుయ్యబట్టారు. టీజీఐఐసీ భూములు తనఖా పెట్టి రూ.10వేల కోట్లు అప్పు తెచ్చారని, ఆ నిధులనే ప్రస్తుతం రైతు భరోసాకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు రూ.15వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు రూ.12వేలు అంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అది కూడా ఇవ్వరని జోస్యం చెప్పారు. రైతు భరోసాను బోగస్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌దేనని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెలా రూ.10వేల కోట్లు అప్పు తెస్తోందని, రాష్ట్రాన్ని మరో శ్రీలంకను చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 14శాతం కమీషన్ సర్కార్ నడుస్తోందని, ఇద్దరు-ముగ్గురు మంత్రులకైతే అదే పనిగా మారిందని ధ్వజమెత్తారు. ఏడాది వ్యవధిలో ఏ గ్రామ పంచాయతీకి ఏ పథకం కింద ఎన్ని నిధులు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని, కాంగ్రెస్‌కు దమ్ముంటే ఇదే అంశం అజెండాగా పంచాయతీ ఎన్నికలకు వెళ్దామని సవాల్ విసిరారు. కేసీఆర్ అంటేనే విశ్వాసఘాతకుడని సంజయ్ మండిపడ్డారు. ఫాంహౌజ్‌లో ఉండేవారికి, ప్రజల సమస్యలు పట్టించుకోనివారికి విపక్షనేత హోదా ఎందుకు? ఆ పదవి హరీశ్‌కో, బీసీ నేతలైన గంగుల, తలసానికో లేదా మరో నేతకో ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు.




Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : BANJARA HILLS

District : Hyderabad

Applicant Name : saidulu dundigani

Applicant Contact No : 8897270005

Service Name : Petition

Sub Service : Crime Petition

Name : CHAKALI PRAVALIKA

Rank : PC

Contact the Below Officers for any Assistance

Office Number


Mobile Number

SHO

ACP

# మంత్రి పీఏ సైదులుపై దుష్ప్రచారం

- వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు కథనాలు
- పరువుకు భంగం కలిగించేలా ఆరోపణలు
- కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకోండి
- బంజారాహిల్స్ పోలీస్ట్ స్టేషన్‌లో ఫిర్యాదు
- విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్న పోలీసులు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కొంతమంది కేటుగాళ్లు ఉద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీఏ సైదులు ఆదివారం నాడు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్‌గ్రూపుల్లో తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం వెలుగులపల్లి గ్రామ పరిధిలోని సింగారం తండాకు చెందిన భూ వ్యవహారంలో తన ప్రమేయం లేకుండా కొంతమంది సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. తాను 8 సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్నానని, ఇంతవరకు తనపై ఎలాంటి మచ్చ లేదని పేర్కొన్నారు. ఆదివారం నుంచి తనపై కొందరు కావాలనే సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్‌లలో తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. తన పరువుకు భంగం కలిగించేలా జరిగే దుష్ప్రచారాలను నిలువరించి, కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించినట్లు సైదులు మీడియాకు తెలిపారు. తాను చేసిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారని, విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించినట్లు తెలిపారు.

# విద్యార్థులకు ఇక పండగే

మొదటిపేజీ తరువాయి

జనవరి 18న అంటే శనివారం తెరుచుకోనున్నాయి. సెలవులపై క్లారిటీ రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను సొంతూళ్లకు తీసుకెళ్లడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. సంక్రాంతి పండక్కి సొంతూరికి వెళ్లి స్నేహితులు, బంధువులతో కలిసి ఆనందంగా గడపేందుకు సిద్ధం అవుతున్నారు. వారం రోజుల క్రితం క్రిస్మస్, బాక్సింగ్ డే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో డిసెంబరు నెల 25, 26, 27 ఇలా వరుసగా సెలవులు వచ్చాయి. ఆ తర్వాత జనవరి 1వ తేదీన ప్రభుత్వం పబ్లిక్ హాలిడే ప్రకటించింది. ఇలా గత డిసెంబర్‌లో వరుస సెలవుల నుంచి తేరుకునేలోపు వెంటనే సంక్రాంతి సెలవులు వచ్చేస్తున్నాయి. దీంతో విద్యార్థులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతికి సొంతూళ్లకు వెళదామనుకునే వారికి ఈసారి ఇబ్బందులు తప్పేలా లేవు. ఎందుకంటే మూడు నెలల ముందు నుంచే ట్రైన్స్, బస్సులు బుక్ అయిపోయి ఉన్నాయి. రిజర్వేషన్ చేద్దామన్నా అక్కడ చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ ఉంది. జనరల్ బోగీల్లో వెళదామంటే కాలు పెట్టే సందు కూడా లేదు. మొత్తానికి ఈసారి పండక్కి ఇంటికి వెళ్లి రావాలంటే జేబులు గుల్ల చేసుకోవాల్సిందే. ఈ సంక్రాంతికి రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపనుంది. అలాగే టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేకంగా 6,432 బస్సులను ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిని గమ్యస్థానాలకు తీసుకెళ్లనుంది.




# 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ రహదారి

- మే నెలలో పనులు ప్రారంభం
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- డ్రైవర్లకు కంటి పరీక్షల శిబిరం ప్రారంభం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మే మొదటి వారంలో 6 వరుసలుగా హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై ఇప్పటికే 17 బ్లాక్ స్పాట్లు గుర్తించామని, బ్లాక్ స్పాట్ల వద్ద పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి చౌరస్తాలోని దాబాలో డ్రైవర్లకు కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి పరీక్ష శిబిరాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించి, వారికి ఉచితంగా కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సీట్ బెల్ట్ ధరించాలని, కళ్ల సమస్యలు ఉన్నవారు తరచూ పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు.



# అవినీతిని ఊడ్చేస్తాం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఢిల్లీలోని ఆప్ సర్కార్ గత దశాబ్ద కాలంగా కేంద్రంతో పోరాడుతూ సమయం వృథా చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశ రాజధానిని భవిష్యత్తు నగరంగా మార్చేందుకు బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు నిలిపివేయదని, అవినీతిని అంతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు రోహిణి ప్రాంతంలో జరిగిన బీజేపీ పరివర్తన్ ర్యాలీలో ప్రధాని వ్యాఖ్యానించారు. ఢిల్లీకి ఆప్ సర్కార్ ఆపదగా ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఢిల్లీలో బీజేపీ మార్పునకు నాంది పలుకుతుందని తెలిపారు. ఢిల్లీలో ఆపద(ఆప్‌ను ఉద్దేశించి)



ప్రభుత్వం తొలగిపోతే, అభివృద్ధి చేసే డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో హైవేల అభివృద్ధి చేస్తోందని, మెట్రో నెట్‌వర్క్ విస్తరణ పనులు చేపడుతోందని తెలిపారు. నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించిందని వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
06.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ఘనంగా నాగేంద్రబాబు జన్మదిన వేడుకలు....

బాల్కొండ,విశాలభారతి

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడు ఆరేపల్లి నాగేంద్రబాబు జన్మదినాన్ని భీమ్‌గల్ యువజన నాయకులు,స్నేహితులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నాగేంద్ర బాబు పుట్టిన రోజు సందర్భంగా హాస్పిటల్ లో పండ్లు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. పేదలకు ఆహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో మమేకమవుతు ప్రజలకు చేతోడు వాదోడుగా ఉంటున్న యువ నాయకుడు నాగేంద్రబాబు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ ను అందరికీ పంచుతూ నాగేంద్రబాబు జన్మదినాన్ని సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అవినాష్ బద్దం, సురేష్,శ్యామ్, రషిద్,మహేష్,రతన్, అనిల్,శ్రీనివాస్,దినేష్,సాయి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సైదాపూర్ విశాల భారతి :-

గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 199495లో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 30ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కుమారస్వామి,ప్రవీణ్,బిక్షపతి, రాజ వీరు రమాదేవి, సుజాత,రాజేశ్వరి,రత్న,మమత,సునీత,రమాదేవి,అనిత, మంగ,రాజమణితదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రైతుబంధు.. రేవంత్ రాబంధు

మొదటిపేజీ తరువాయి

భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతదని.. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు.

డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.

**నేటి నుంచి నిరసనలు..**

"రైతు రుణమాఫీ, రైతుబంధు కోసం కేసీఆర్ పదేళ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ప్రభుత్వం రైతుభరోసా కింద రూ.15 వేలు ఎందుకు ఇవ్వదో రైతులు నిలదీయాలి. ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే బాగుండేవని ముఖ్యమంత్రి అనడం.. తెలంగాణను అవమానపరచడమే.

## ఫార్ములా-ఈ కేసులో.. నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్!

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఫార్ములాఈ కారు రేసు కేసుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోమవారం మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించనుంది. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. న్యాయ నిపుణుల సూచన మేరకు ఈ కేసులో విచారణకు హాజరవుతానని కేటీఆర్ కూడా శనివారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. మరోవైపు తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్ర యించారు. ఈ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ప్రకటించే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని పేర్కొంది. అయితే విచారణ కొనసాగించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌ను విచారణకు రావాల్సిందిగా ఏసీబీ నోటీసులిచ్చింది. దీంతో సోమవారం జరగనున్న పరిణామాలపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇదే కేసులో ఈ నెల 7న విచారణకు రావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేటీఆర్‌కు సమన్లు జారీ చేసింది. కాగా, ఈ కేసులో సహనిందితులుగా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి, అరవిందకుమార్‌లనూ ఈ నెల 2, 3వ తేదిల్లోనే విచారణకు రావాలని ఈడీ సమన్లు జారీ చేయగా.. వారిద్దరు కొంత సమయం కావాలని రాతపూర్వకంగా కోరారు.

## అనిల్ ఈరవత్రిని పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ,విశాలభారతి



రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. కోరుట్ల పట్టణానికి చెందిన అనిల్ ఈరవత్రి మామ వాసం భూమానంకొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కోరుట్ల పట్టణంలో అనిల్ ఈరవత్రిని అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగ్మా హాస్పిటల్ లో అర్ధరాత్రి మహిళా మృతి

- వాట్సప్ వైద్యం చేసి శవానికి ఖరీదు
- వైద్య నిపుణులు అందుబాటులో లేక అర్ధరాత్రి మహిళ మృతి
- నెలనెలా మామూలు మత్తులో డిఎంహెచ్ అధికారి
- మహిళ జీవించే హక్కును కాలా రాసిన ప్రగ్మా హాస్పిటల్
- ప్రభుత్వ పెద్దల ఫ్లెక్సీలతో ప్రగ్మా హాస్పిటల్ మేనేజ్మెంట్ ఫోజులు
- ప్రాణం పోసే వైద్యులను అడ్డకూలీలుగా మార్చుతున్న హాస్పిటల్స్
- అడ్డగోలు వైద్య వ్యాపారాన్ని అడ్డు కోలేకపోతున్న అధికారులు.
- బాధిత కుటుంబానికి అండగా ప్రజాసంఘాల నాయకులు




ఎల్బీనగర్ విశాలభారతి :

నగరానికి వలస వచ్చిన నల్గొండ జిల్లా ,నేరేడుచర్ల మండలం, చిల్లెపల్లి గ్రామానికి చెందిన కుంచం సైదులు , భార్య సంధ్య వయసు 28 కలిసి ఏడేండ్ల కుమారునితో హయత్ నగర్ సమీపంలో బొమ్మల గుడి శివం హిల్స్ రోడ్ నెంబర్4లో నివాసం ఉంటున్నారు.ఈనెల మూడు తారీకు సాయంత్రం నాలుగు గంటలకు జ్వరం, తలనొప్పితో తనకు తానుగా నడుచుకుంటూ అడ్మిషన్ అయి సంధ్య అయిదు తారీకు అర్ధరాత్రి ఆదివారం వైద్యులు అందుబాటులో లేక వాట్సప్ వైద్య సూచనలతో నాలుగు గంటల పాటు నరకయాతనతో సంధ్య మృతి చెందారు. హాస్పిటల్ లో వాట్సాప్ ద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులను వైద్యుల సూచనలతో ట్రీట్మెంట్ చేసి నిరుపేద మహిళ నిండు ప్రాణాలు తీసిన ప్రాగ్మ హాస్పిటల్. భర్త సైదులు మాట్లాడుతూ అందుబాటులో స్పెషలిస్టులు ఉంటే నా భార్య బతికేది అని కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు చారీ మాట్లాడుతూ నిర్లక్ష్యపూరితంగా వైద్య నిపుణులను 24 గంటలు అందుబాటులో ఉంచకుండా రోగి ప్రాణాలు తీసి శవాలకు ఖరీదు కడుతు ప్రభుత్వ పెద్దల ఫ్లెక్సీలతో మేనేజ్మెంట్ ఫోజులు కొడుతూ వైద్య నిపుణులను అడ్డ కూలీలుగా మారుస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతూ లక్షలాది రూపాయలు రోగులనుండి తీసుకుంటూ ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచకుండా వాట్సాప్ ద్వారా నిపుణులతో సూచనలు తీసుకుంటూ అనుభవం లేని వారిచే వైద్యం నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా సంధ్య అనే మహిళ ప్రాణం తీయడం దురదృష్టకరం . ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత స్థాయి అధికారులు, ప్రభుత్వ పెద్దలు హాస్పిటల్ అడ్డగోలు వైద్య వ్యాపారం పై చర్యలు తీసుకొని హాస్పిటల్ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ పరిధిలో రోజువారీగా పదుల సంఖ్యలో రోగులు మరణిస్తున్న పట్టించుకోని వైద్యాధికారులు. అధికారులకు అవినీతి మత్తు అడ్డు వస్తుందా! లేదా రాజకీయ పలుకుబడి అడ్డు వస్తుందా !ప్రజలు సందేహ పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నందిగామ వెంకటేష్, కోర్ర బాలు నాయక్, హెచ్ .ఆర్ .పి .డబ్ల్యు. ఓ ప్రతినిధులు కడారి అన్నపూర్ణ, రాణి, ఏ .సాయి కుమార్ నాంపల్లి మల్లేష , వలిజాలాయాదయ్య, అనపోసల వెంకటేష్ ,బచ్చు రామకృష్ణ, కట్టెకోల గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ సెల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభం

- రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా పంది పెంటయ్య నియామకం.
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం,
- జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి , మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమె ముఖ్య లక్ష్యంగా రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ఇలాంటి పనులు చేస్తూ అవహేళనగా మాట్లాడుతున్నారని అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పంది పెంటయ్య నాపై నమ్మకంతో జిల్లా చైర్మన్ గా నియమించినటువంటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం పెట్టడం జరిగింది అని ఈ కార్యాలయాని పెంటయ్యను రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా పంది పెంటయ్య ను నియమించడం జరిగిందని జిల్లాలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం పంది పెంటయ్యను ఎస్సీ సెల్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులుగా నియమించడం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పంది పెంటయ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నన్ను పిలిచి కార్యాలయం ప్రారంభోత్సవానికి పిలవడం చానా సంతోషమని ఇక్కడికి విచ్చేసినటువంటి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్ల నరసింహారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ జైపాల్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ చిరంజీవి, పెద్ద అంబర్పేట్ బి బ్లాక్ అధ్యక్షులు భాస్కరాచారి,మైపాల్ రెడ్డి, పత్తి ప్రవీణ్,ప్రమోద్,ఆర్యన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి రైతు భరోసా నిధులు
## ఎలాంటి కండీషన్లు లేవు

మొదటిపేజీ తరువాయి

పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.8.4 కోట్లతో నిర్మించనున్న మూడు 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేశారు.

**ఎన్ని కుట్రలు చేసినా రైతు భరోసా అమలు చేసి తీరుతాం**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటికే రూ.లక్ష వరకు రైతుల రుణాలు మాఫీ చేశామని, మరికొద్ది రోజుల్లో రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతులకు భరోసా కల్పిస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించారు. ఎవరు అడ్డొచ్చినా.. ఎన్ని కుట్రలు చేసినా రైతు భరోసా అమలు చేస్తామని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. జనవరి 26 నుంచి ఈ కార్యక్రమం చేపడతామని, రైతులతో పాటు భూమిలేని రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఆత్మ భద్రత పేరుతో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామని ప్రకటించారు.

**కేటీఆర్, హరీశ్ రావు దుష్ప్రచారం**

బీఆర్ఎస్ పార్టీ తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు మాటలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందన్నారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని.. దుష్ప్రచారం చేసేందుకు కొన్ని మీడియా ఛానళ్లను వాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత 56 వేల మందికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని భట్టి అన్నారు. ఇచ్చిన మాటలను నిలబెడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు తలెత్తేకునేలా ప్రభుత్వం చేసింది. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క సూచించారు.

**గురుకుల విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం**

వసతి గృహాల్లోని విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యమని, అందుకే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కాస్మెటిక్ చార్జీలు పెంచామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎస్సీ, బీసీ గురుకుల బాలికల పాఠశాలలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహాల్లోని వంట గదుల్లోకి వెళ్లి విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించి డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 06.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్ ని ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న భువనగిరి పార్లిమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

## ఆర్థిక సహాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ,విశాలభారతి



ఇటీవలే మృతిచెందిన కుంటుంబానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు.వేల్పూర్ మండలం జాక్రన్ పల్లి గ్రామానికి చెందిన బంగాలి రవి ఇటివలే హార్ట్ స్ట్రోక్ తో మరణించారు.ఈ విషయాన్ని నాయకులు ద్వారా తెలుసుకున్న ఆయన వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు.ఈ సందర్భంగా బంగాలి రవి కుటుంబ సభ్యులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# పోరాటాలతోనే పరిష్కారం

- సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు
- సిపిఎం ఆధ్వర్యంలో పటాన్ చెరులో 2కే రన్

పటాన్ చెరు,విశాలభారతి:

కార్మిక, కర్షక, ప్రజాసమస్యలు పరిష్కారం అవ్వాలంటే ఉద్యమాలు, పోరాటాలతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అధ్యక్షతన జరిగిన 2కే రన్ లో మహాసభల వర్కింగ్ ప్రెసిడెంట్ జే మల్లికార్జున్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రామచంద్రపురంలోని అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన టూ 2కే రన్ ను ఆయన ప్రారంభించి, స్వయంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం అవుతాయే తప్ప పాలకుల దయ దాక్షిణ్యాల పైన కాదని చెప్పారు. 10 ఏండ్ల టిఆర్ఎస్ పాలను తిరస్కరించి మన కష్టాలు తీరుస్తారని కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా కార్మికుల కనీస వేతనాలు పెరగలేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి సంవత్సరం దాటినా పరిష్కరించడం కాలేదన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏకంగా కార్మిక వర్గం పైనే దాడి




చేస్తుందని, 49 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిందని, గెజిట్ చేసే విధంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కొల్లగొట్టుకోండని ఆదాని, అంబానీలకు మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఆరోపించారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి కార్మిక కర్షక ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, ఎం శ్రీనివాస్, బంగారు రాజు, వెంకటేశ్వరరావు, సదాశివరెడ్డి, శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, రాజు, మణిరాజ్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, చక్రధర్ సింగ్, రామకృష్ణ, నర్సింలు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం గర్వకారణం

- అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, విశాల భారతి :



ఉత్తమ పార్లమెంటురియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో సస్యశ్యామలను చేసి వ్యవసాయ రంగంలో, త్రాగునీరు సమస్యను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్ర సాధకుడు ప్రజాస్వామ్యవాది జైపాల్ రెడ్డి పేరు పెట్టడం గర్వకారణం అని టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేయడం సంతోషించదగ్గ విషయం అని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే లకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, కల్వకుర్తి ప్రజానీకం, జైపాల్ రెడ్డి అభిమానుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందిన జోగు సుమతి

దేవరుప్పల, విశాల భారతి



దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన కీర్తిశేషులు జోగు నారాయణ జోగు ఐలమ్మ ల కుమార్తె జోగు సుమతి నిరుపేద కుటుంబంలో జన్మించింది. చిన్ననాటి నుండి చదువులో చురుకుగా ఉండేది. మండలంలోని రాజీవ్ నగర్ చిన్నమదూర్ కు చెందిన మేడ యాదగిరితో సుమతి వివాహం జరిగింది. డాక్టరేట్ పట్టా పొందాలనే పట్టుదలతో లక్ష్యం వైపు అడుగులు వేస్తూ పై చదువులు చదవడం కొరకు భర్త మేడ యాదగిరి ప్రోత్సాహంతో హైదరాబాద్ వెళ్ళి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రఖ్యాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు డాక్టర్ కలీం ఆహ్మద్ జలీలి పర్యవేక్షణలో భౌతికశాస్త్రం విభాగంలో పరిశోధన చేసి ఇటీవల డాక్టరేట్ పట్టాను జోగు సుమతి సాధించారు. సుమతిని ప్రోత్సహించిన తన భర్త మేడ యాదగిరికి, తల్లిదండ్రులకు, సోదరులకు, స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీహెచ్డీ పట్టా పొందడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.




## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

- సిపిఎం పార్టీ ఏరియా కన్వీనర్ పిప్పళ్ళ శివశంకర్

ఆమనగల్లు, విశాల భారతి :

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ మున్సిపల్ యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సిపిఎం పార్టీ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000 లుగా నిర్ణయించాలని, ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000 ల వేతనం అమలు చేయాలన్నారు. కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులను, లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ న48 గంటల పాటు మున్సిపాలిటీల ముందు దీక్షలు జనవరి 6వ తేదీన కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కన్వీనర్ జిల్లెల్ల పెంటయ్య, నాయకులు ఆమనగల్లు మున్సిపల్ నాయకులు హంసమ్మ, రవి, గోపి, విజయ్,జంగమ్మ, సుధాకర్, అంజయ్య వివిధ మున్సిపల్ కార్మికులు దీక్షలో పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ముఖేష్ ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ డిమాండ్

సూర్యాపేట, విశాల భారతి

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్ ని అతి క్రూరంగా హత్య చేసి, సెప్టిక్ ట్యాంక్ లో పడేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కఠినమైన చట్టాలు తీసుకురావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు డిమాండ్ చేశారు. ఛత్తీస్ ఘడ్ బీజాపూర్, బస్తర్ దండకారణ్యంలో ఉన్న ఆదివాసీల సమస్యలను వెలికి తీయడంలో, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా ముఖేష్ చాలా కీలకంగా ఉండేవాడని.. దండకారణ్యంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరుగుతున్న పోరాటంలో నలిగిపోతున్న ఆదివాసీల హక్కుల కోసం జర్నలిస్టుగా జాతీయస్థాయిలో ముఖేష్ చేసిన కృషి వెలకట్టలేనిదని వారన్నారు. బీజాపూర్ జిల్లాలో ఒక రోడ్డు కాంట్రాక్టర్ 50 కోట్ల రూపాయల విలువైన రోడ్డు నిర్మాణ పనులకు ఎటువంటి మార్పులు లేకుండా 120 కోట్ల రూపాయలకు అంచనాలు పెంచి ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చేసిన కుట్రను ముఖేష్ పలు వార్త కథనాల ద్వారా బహిర్గతం చేయటం వల్ల కక్షపెంచుకున్న ఆ కాంట్రాక్టర్ కిరాయి గుండాలతో అతి క్రూరంగా ముఖేష్ ని హత్య చేయించి సెప్టిక్ ట్యాంకులో దాచిపెట్టిన వైనం అత్యంత అమానవీర సంఘటనని, ముకేశ్ హత్యకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖేష్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని , దేశంలో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టడానికి తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేకమైన కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. జాతీయ జర్నలిస్ట్ సంఘాలు ఆ దిశగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, జిల్లా నాయకులు బుక్క ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఆదుకోండి ఎమ్మెల్యే సారు

- చిరు వ్యాపారులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు, విశాలభారతి :

ఆమనగల్లు పట్టణంలో రోడ్డు విస్తరణలో వ్యాపారాలను కోల్పోయి వీధులపాలయ్యామని, రోడ్డు ఇరువైపుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి తమను ఆదుకోవాలని చిరు వ్యాపారుల సంఘం నాయకులు ప్రభుత్వానికి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. దశాబ్దాల కాలంగా ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం, హైదరాబాద్ మార్గాల, షాద్నగర్ రోడ్లకు ఇరువైపులా డబ్బాలు వేసుకుని చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి రోడ్డు వెడల్పుతో వారి జీవితాలు చిద్రమైపోయాయని, తమకు బుక్కెడు బువ్వ పెట్టే అడ్డాలు పోయాయని, రోడ్డుపై చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా తమ గోడు అరణ్య రోదణగానే మిగిలిందని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డబ్బాల వెనుక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో తమకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమర్పించిన వినతి పత్రాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గాజుల శీను, ఉపాధ్యక్షులు రూపం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ద్యాసం నరేందర్, కార్యదర్శులు యాదగిరి, రజాక్ మల్లేష్, నాయకులు బట్టు కిషన్ రెడ్డి, యాచారం వెంకటేశ్వర్లు, సంజీవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# సిజిఆర్ ఆత్మీయ కుటుంబ సమ్మేళనం

ఆమనగల్లు, విశాలభారతి :

కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హరిత పరివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని హనుమాస్పల్లి గ్రామంలోని ఎర్త్ సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ తదుపరి కార్యక్రమాలకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ పరిచయ కార్యక్రమం చేసుకొని సతీ సమేతంగా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబరాలు, పిల్లలు పతంగులు ఎగురవేసి గేంతులు వేశారు. అనంతరం భోగి మంటలు వేసి పండుగ వాతావరణంలో తమ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పురుషోత్తం రెడ్డి , కె. లక్ష్మారెడ్డి, కె. లీల లక్ష్మారెడ్డి, దిలీప్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి,శివప్రసాద్ రావు, తులసి రావు, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నమయ్య, రాజేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, స్టాఫ్ సభ్యులు ఉమామహేశ్వర్ రెడ్డి, అన్నమయ్య, అనుదీప్, కోటి, నగేష్, లక్ష్మీ ప్రసన్న, హరిత సభ్యులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
06.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## కాంగ్రెస్ లో చేరిన మోర్తాడ్ మత్స్యకార సంఘం సభ్యులు



బాల్కొండ, విశాల భారతి

మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం సభ్యులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజా పాలనకు మద్దతుగా ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో పని చేయుటకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశ్రామికవేత్త కె.ప్రసాద్ రెడ్డి, చేతుల మీదుగా సేవాలాల్ అగర్బత్తి ఆవిష్కరణ

జహీరాబాద్, విశాలభారతి;

జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలంలో సజ్జాపూర్ గ్రామంలో పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి,చేతుల మీదుగా సేవాలాల్ అగర్బత్తిలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కె.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..గిరిజన కుటుంబంలో జన్మించి మంచి ఆలోచనతో తాను సేవాలాల్ అగర్బత్తి పేరుతో మంచి అగర్బత్తిలను ప్రజల్లోకి తేవడం చాల గొప్ప విషయం అన్నారు.యువత అనుకుంటే ఏదైనా సాధించాగలుగుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ అగర్బత్తి ఫౌండర్ సీఈవో గోపాల్ మహా రాజ్,గిరిజన జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వినోద్ నాయక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేతావత్ ధర్మ నాయక్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్,సజ్జాపూర్ గ్రామవాసులు మరియు నాయకులు పాల్గొన్నారు.






# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- సక్సెస్ శోటోకాన్ కరాటే 8వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో నీలం

పటాన్ చెరు,విశాలభారతి

స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, మాజి సర్పంచ్ మల్లారెడ్డి, మోకిలా వెంకటేష్, రాజు గౌడ్, బాలు, సతీష్, పాండు, గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిక


కోదాడ, విశాలభారతి:

నడిగూడెం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన లంజపల్లి సైదులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయం నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శ్రీనివాస్, గుండు లింగరాజ్, శ్రీరాముల శ్రీనివాస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రమేష్ బిదురీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

- మీసాల ఉపేందర్

పాలకీడు, విశాలభారతి:



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిల్లి భారతీయ జనతా పార్టీ నాయకుడు రమేష్ బీధురీ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిల ఫోరమ్ మాజీ జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ కోరారు.డిల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్కాజి నియోజకవర్గం నుండి తాను విజయం సాధిస్తే స్థానిక రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్ల మారుస్తానని పిచ్చి పిచ్చిగా అనడం మహిళలపై అతనికున్న స్వభావాన్ని తెలియజేస్తున్నదని,తల్లిగా,చెల్లిగా,అక్కగా,భార్యగా కూతురుగా ఆప్యాయత అనురాగాలు పంచుతున్న మహిళలను దేవతలుగా పూజించే సంస్కృతి గల భారత దేశంలో ఒక గొప్ప స్థితి లో ఉన్న మహిళనే ఈ విధంగా అవమానిస్తే, సాధారణ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు .ఈ వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్, న్యాయస్థానాలు సుమోటో గా స్వీకరించి రమేష్ బిదురి పై చట్ట ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,మహిళల పట్ల బిజేపి కి ఏ మాత్రం గౌరవం ఉన్న ప్రియాంకగాంధీ పై ఇంతటి నీచంగా మాట్లాడిన వ్యక్తిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ఇలాంటి వ్యక్తులు చట్టసభలకు వెళితే ఇంకిమేమి మాట్లాడుతారో అని , ఇలాంటి నీచపు మాటలు మాట్లాడిన వారిని పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించి చట్ట సభలకు వెళ్లకుండా చూడాలని కోరారు. భగవద్గీత,భారత రాజ్యాంగంలను కించ పరిచేలా మాట్లాడిన రమేష్ బిదూరీ పై బిజేపీ నాయకత్వం,మహిళ నాయకులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో మహిళా లోకం మొత్తం గమనిస్తున్నారని,ఇప్పటికే దేశంలోపసిపిల్లల పై,బాలికల పై,స్త్రీల పై ఊహకందని అగయిత్యాలు జరుగుతున్నాయని,అగయిత్యలు ఆపడానికి ఎన్నో కఠిన చట్టాలు అమలు చేసిన కానీ ఇలాంటి వ్యక్తులవల్ల మహిళా మూర్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆయన తీవ్ర అవేదన వ్యక్తం చేశారు.



## పేద కుటుంబానికి తీగల ఆర్థిక సహాయం

నూతనకల్, విశాలభారతి:

నూతనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సమ్మటి ఇస్తారు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పరామర్శించి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి సాగరు వేంపల్లి కోటిరెడ్డి బూడిద మల్లయ్య వీరమల శ్రీను బండపల్లి శ్రీరాములు గుండాల దేవలింగం సమ్మటి బాలను తాళ్లపల్లి మధు బండపల్లి చంద్రు దండ సతీష్ బండపల్లి జలంధర్ బండపల్లి మహేష్ పుల్సార్ బాలకృష్ణ నలుగురు వంశీ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు





# గ్రామ సేవలకు చిరు సత్కారం

నేరేడుచర్ల, విశాలభారతి:

పెంచికలదిన్నె గ్రామపంచాయతీలో ఉత్తమ సేవలందిస్తున్న సిబ్బందికి, వారిని నడిపించిన గ్రామ మాజీ సర్పంచ్ కు ప్రముఖ వ్యాపారవేత్త సహకారంతో మాజీ సర్పంచ్ న్యాయవాదులు సుంకర క్రాంతి కుమార్ , ప్రదీప్తి లు సిబ్బందిని సన్మానించి 12 వేల రూపాయల దుస్తులు పంపిణీ చేశారు. గతంలో గ్రామపంచాయతీకి ఉదాహరణతో అందించిన ఫ్రీజర్ బాక్స్ ను సక్రమ పద్ధతిలో ఉపయోగిస్తూ గ్రామంలోనే కాక చుట్టూపక్క గ్రామాలకు సహకారం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని , నిత్యం గ్రామంలో సేవలు అందిస్తున్న సిబ్బందికి రావులపల్లి ప్రసాద్ సహకారం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర వాణీ, శ్రీరామ్ మూర్తి , సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు, విశాలభారతి:



మండలంలోని సారపాక గ్రామం మసీద్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సారపాక ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి టోర్లమెంటును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని సాలువతో సత్కరించారు, అనంతరం రెండు టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత గొప్పగా టోర్నమెంట్ ను నిర్వహించిన ఇంగువ రమేష్ ని, రహీంని అభినందించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు అన్ని విధాలుగా నా సహకారం అందిస్తానని తెలియజేశారు క్రికెట్ పోటీలకు ప్రైజులు స్పాన్సర్ చేసిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డిని, కిషోర్ని అభినందించారు. కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## క్విక్ టుడే క్యాలెండర్ ఆవిష్కరించిన ఈటెల రాజేందర్

మేడిపల్లి, విశాలభారతి:

క్విక్ టుడే తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను మల్కాజిగి RCరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గురువారం ఆవిష్కరించారు. శామీర్‌పేటలోని ఈటల నివాసంలో ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తి క్లిష్టమైనదని, సమాజం పట్ల విశిష్టమైన పరిజ్ఞానం ఉంటుందని అన్నారు. బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో క్విక్ టుడే తెలుగు దినపత్రిక ఎడిటర్ జిల్లాల బుచ్చిరెడ్డి, వన్‌నేషన్ దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి గొట్టిముక్కల కిషోర్ కుమార్, అరుణప్రభ రిపోర్టర్ శ్రీధర్, వాయిస్ టుడే రిపోర్టర్ రఘు, కొల్లు నరేశ్, బీజేపీ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగుల సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రూరల్ కార్యదర్శి హైమారెడ్డి, టీఏసీ మెంబర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భట్టు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

ఆమనగల్లు, విశాల భారతి :

ఆమనగల్లు మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షుడు యంఏ.పాషా ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. కాలనీలో కరెంట్ లోఓల్టేజ్ సమస్య చాల తీవ్రంగా ఉండటం చేత బోర్ మోటార్లు,వాషింగ్ మిషన్లు,ఫ్రీజ్ లు ఇతర గృహోపకరణాలు తరచూ కాలిపోతున్నాయని, రెండు ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటు చేయాలని కాలనీలో తీవ్ర నీటి సమస్య ఉన్నందున కృష్ణ వాటర్ పైప్ లైన్ త్వరితగతిన ఏర్పాటు ,ఓవర్ హెడ్ ట్యాంక్,సిసి రోడ్లు,వీధి దీపాలు,అండర్ గ్రౌండ్ మురుగు కాలువలు,చెత్త డంపింగ్ యార్డ్ మరియు కమ్యూనిటీ హాల్ కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేసినట్లు పాషా తెలిపారు. పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ జంగయ్య, కార్యవర్గ సభ్యులు అల్లాజీ గౌడ్, గుజ్జరి నర్సింహా, విడియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
06.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# అయ్యప్పలో హడలెత్తిస్తున్న హైడ్రా

- ఆక్రమణలపై మరోసారి విరుచుకుపడ్డ హైడ్రా బృందం
- మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఓ భారీ అక్రమ భవనం కూల్చివేత

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో హైడ్రా హడలెత్తిస్తోంది.శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమెట్ విలేజ్ అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రహదారికి పక్కనే ఓ బిల్డర్ భారీ అక్రమ భవనాన్ని నిర్మించడంతో స్థానికంగా ఫిర్యాదులు వెలువెత్తాయి. సెల్లార్తో పాటు ఏడు అంతస్తుల భవనం నిర్మించిన సదరు బిల్డర్ కు నోటీసులు జారీ చేసి కూల్చివేత మొదలుపెట్టింది హైడ్రా. బిల్డింగ్ నిర్మాణం అక్రమమని హైకోర్టు ఇప్పటికే తేల్చి చెప్పింది.దీంతో యజమానికి జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు.శనివారం అక్రమ భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చుట్టుపక్కల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూల్చివేయాలని ఆదేశాలు జరిచేశారు.కాగా అక్రమ భవనం వద్దకు చేరుకోనున్న బాహుబలి క్రెన్.ఇప్పటికే జెసిపి సహాయంతో కూల్చివేతలు మొదలుపెట్టారు హైడ్రా సిబ్బంది. కూల్చివేతలకు ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తగా అక్రమ నిర్మాణం వద్ద భారీ పోలీసులు,డిఆర్ఎఫ్ బృందాలు బందోబస్తును ఏర్పాటు చేశారు. అయితే ఈ భవనం ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో 11కేవిఏ పవర్ సప్లై నిలిపివేశారు విద్యుత్ శాఖ అధికారులు. ప్రస్తుతం కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

## సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ 13వ డివిజన్ పి అండ్ టి కాలనిలో 49లక్షల రూపాయల వ్యయంతో సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసారు.స్థానిక కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్నలక్ష్మి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్,మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హాజరయ్యి పనులను ప్రారంభించారు.





# మల్లన్న ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

**పటాన్ చెరు,విశాలభారతి**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో గల విగ్నేశ్వర కాలనీ అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. మంచినీటి గుర్తుతో నిత్యం ఇబ్బందులు పడే మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీళ్లు అందించిన ఘనత తమ పాలకవర్గానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, బిజిలి రాజు, చంద్రకళ గోపాల్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ 22వ డివిజన్ పరిధిలోని బుద్ధ నగర్ రోడ్ నంబర్ రెండు మూడులో సీనియర్ సిటిజన్ల కోసం నూతన భవన నిర్మాణం,సీసీ రోడ్లు,ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ పాలకవర్గం సభ్యులతో కలిసి...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు,డిఈ సాయినాథ్ గౌడ్,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు,మహిళా నాయకురాల్లు,డివిజన్ సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,యూత్ సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# 'మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి'

- 'సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాల్సిందేనని, కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీశ్ హెచ్చరించారు. తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి దీక్ష చేపట్టారు. అనంతరం సీఐటీయూ మున్సిపల్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జగదీశ్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్డ్పే పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్లో జరుగుతున్న అవకతవకలను నివారించాలని సూచించారు. ప్రమాదబీమా వర్తింపజేసి, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం సోమవారం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమానికి కార్మికులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేతరి దాసు, మహేష్, వెంకటేష్, భాగ్యమ్మ, మంకమ్మ, ఎల్లమ్మ, అండాలు, లక్ష్మి, సులోచన, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తాం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు
- మైనంపల్లికి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపిన కొప్పిశెట్టి, గంధం

**కూకట్ పల్లి విశాల భారతి:**

మాజీ ఎమ్మెల్సీ మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావుని నూతన సంవత్సరానికి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ గంధం రాజు లు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్ ,సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి
- దర్గ దయాకర్ రెడ్డి,మంద సంజీవరెడ్డి.

**బోడుప్పల్ ,విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల రెడ్డి సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం విద్యా జ్యోతి హై స్కూల్ ప్రాంగణంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బారసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జిల్లెల సంజీవరెడ్డి,కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య,మోదుగుల శేఖర్ రెడ్డి,ఎడ్ల దీపకరన్ రెడ్డి,రెడ్డి సంఘం ప్రతినిధులు బి శ్రీనివాస్ రెడ్డి,కె శశిధర్ రెడ్డి,రామ్ రెడ్డి, సురేఖ వెంకట్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,రఘుపాల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, రఘు తిరుపతిరెడ్డి,శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి,పురుషోత్తం రెడ్డి,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మండల కమిటీ అధ్యక్షులుగా మహబూబ్ ఖాన్

**నర్సింహులపేట, విశాలభారతి:**

మండల కేంద్రంలోని మసీదులో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ముస్లిం కులస్థులు అందరూ కలిసి ఆదివారం మండల ముస్లిం కమిటీని ఎన్నుకున్నారు. రామన్నగూడెం గ్రామానికి చెందిన మహ్మద్ మహబూబ్ ఖాన్ ను మండల అధ్యక్షులు గా, ఉపాధ్యక్షులు గా కొమ్ములవంచ గ్రామానికి చెందిన మహ్మద్ అమీర్ ఫాషా ను, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులపేట గ్రామానికి చెందిన మహ్మద్ ఆన్వర్ ను సహాయ కార్యదర్శులుగా ఎస్ కె అబ్జల్ పడమటిగూడెం ఎం డీ ఖాదర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అయిన మహబూబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతుండడం విశేషం. ఈ ఎన్నికలలో నర్సింహులపేట మసీదు మౌలానా నయిమోద్దీన్, యం డి జహూర్, ఖాసీం అలీ(సలీం ), మైనొద్దీన్,యం డి అంజద్ ,నయీమ్ పాషా, యం.డి మున్వర్, మస్తాన్ రామన్నగూడెం గ్రామానికి చెందిన యం డి యాఖుబ్ జానీ, జయపురం గ్రామానికి చెందిన యండి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
సోమవారం, 06.01.2025 హైదరాబాద్






## 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా టికెట్ రేట్ల పెంపుకు గ్రీన్ సిగ్నల్

టాలీవుడ్ అగ్ర నటుడు విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం చిత్రబృందానికి ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.విడుదల రోజు నుంచి మొదటి పది రోజులు సింగిల్ స్క్రీన్స్ లో రూ. 100 అలాగే ముల్టీప్లెక్స్ లో రూ. 125 పెంచుతూ అనుమతులు ఇచ్చింది. ఈ పెంపుతో సంక్రాంతికి వస్తున్నాం టికెట్ ధరలు రూ. 245, రూ. 175 రూ. 302 గా ఉండనున్నాయి. యంగ్ డైరెక్టర్ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వస్తున్న ఈ సినిమాలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ మాజీ గర్ల్ ఫ్రెండ్ గా మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన గోదారి గట్టు మీద రామచిలకవే మీను సాంగ్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు పెంచాయి.



## డాకు మహరాజ్ సినిమాకు టికెట్ల ధరల పెంపు..

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ సినిమాకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. టికెట్ ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతినిచ్చింది. ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఉదయం నాలుగు గంటల నుంచి బెనిఫిట్ షోలకు అనుమతినిస్తూ.. ప్రీమియర్ షో టికెట్ ధరలను రూ.500(జీఎస్‌టీతో కలిపి)గా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే విడుదలైన మొదటిరోజు నుంచి జనవరి 25 వరకు రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఈ షోలకు మల్టీప్లెక్సుల్లో టికెట్‌పై రూ.135, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.110 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సంక్రాంతి బరిలో ఉన్న గేమ్ ఛేంజర్ సినిమాతో పాటు సంక్రాంతికి వస్తున్నాం సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టికెట్ల రేట్ల పెంపునకు అనుమతినివ్వగా తాజాగా ఈ లిస్ట్‌లో డాకు మహరాజ్ కూడా చేరింది. డాకు మహరాజ్ సినిమా విషయానికి వస్తే.. 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## విజయ్‌కి పోటీగా రాజకీయాల్లోకి త్రిష..



సిల్వర్ స్క్రీన్ పై ఓ హీరోయిన్ మహా అయితే పదేళ్ల పాటు ఉంటుందేమో కానీ ఇరవై ఏండ్లకుపైగా హీరోయిన్ గా రాణిస్తూ అంతేకాకుండా స్టార్‌డమ్‌ను అలానే కాపాడుకోవడం అనేది మాములు విషయం కాదు కానీ త్రిష మాత్రం ఇప్పటికీ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల లిస్టులో ఉంది. 40 ఏళ్ల త్రిష చేతిలో ఇప్పటికీ ఐదు సినిమాలు ఉన్నాయంటే ఆమె క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలావుండగా త్రిషకు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇంతకీ ఈ వీడియోలో ఏం ఉందంటే.. సామాజిక సమస్యలపై పోరాడుతూ, ప్రజా సేవ చెయ్యాలన్నది తన ఆలోచన అని ఈ ఇంటర్వ్యూలో వెల్లడించింది త్రిష. ఇలా చేయాలంటే కేవలం రాజకీయాల వల్లే సాధ్యమని ఆమె అభిప్రాయపడింది. తనకు రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆసక్తి చాలా ఉందన్న త్రిష.. ఏదో ఒకరోజు తమిళనాడుకి ముఖ్యమంత్రి కావాలనేది తన కోరిక అని చెప్పకొచ్చింది. త్రిష కామెంట్స్ చూస్తుంటే ఆమె వచ్చే ఎన్నికల టైమ్ నాటికి రాజకీయాల్లోకి రావడం ఖాయంగానే కనిపిస్తుంది. తమిళనాడు రాజకీయాలను, సినిమాలను వేరువేరుగా చూడలేము. ఈ రెండింటికీ విడదీయరాని సంబంధం ఉంది. స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన జయలలిత అక్కడి రాజకీయాలను శాసించారు. ఆ తరువాత చాలా మంది హీరోయిన్లు రాజకీయాల్లోకి వచ్చిన అందరూ సక్సెస్ కాలేకపోయారు. తాజాగా కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ కూడా సినిమాలను పక్కన పెట్టి రాజకీయ పార్టీని స్థాపించారు. హీరోయిన్ త్రిష కూడా విజయ్ కు మంచి ఫ్రెండ్ . మరి ఆమె భవిష్యత్తులో విజయ్ పార్టీలో చేరుతుందా లేకా కొత్త పార్టీ ఏమైనా పెడుతుందా అన్నది చూడాలి. ఇక్కడ ఇంకో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇప్పటివరకు విజయ్ సినిమాలో తప్ప మరెవ్వరి సినిమాల్లో కూడా త్రిష ఐటమ్ సాంగ్ చేయలేదు. మరి అలాంటి త్రిష .. విజయ్‌కి పోటీగా రాజకీయాల్లోకి వస్తుందా అన్నది ఇంట్రెస్టింగ్ పాయింట్. ఇక తమిళనాడు అసెంబ్లీకి 2026 ఏప్రిల్ లేదా మే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ అక్కడ బలంగా ఉంది.



## హాట్ లుక్‌లో పొలిమేర నటి

పొలిమేర ఫ్రాంచైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది.'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పకుంటోంది.పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.